


శ్రీ గురుభ్యోనమః
" గీతం వాద్యం తథా నృత్యం త్రయం సంగీత ముచ్యతే "
అని సంగీత రత్నాకరంలో చెప్పబడినది. ఇవన్నీ ఒకచోట కొలువైతే అదే
"శ్రీరాధాకృష్ణ సంగీత, నృత్య కళాక్షేత్ర"
Artist
నాట్య విశారద, నాట్య మయూరి, అభినయశ్రీ,
కళాకుంజ్, కళాకీర్తి, కళాప్రభ, కళావతంస
కుమారి గోరుగంతు లక్ష్మీదీపిక
SRI RADHA KRISHNA KALAKSHETRA
శ్రీ
డైరెక్టర్
సంగీత, నాట్య, వైదిక సుధాకర
బ్రహ్మశ్రీ డా॥ గోరుగంతు.బి. నారాయణ
ప్రధానోపాధ్యాయురాలు
అంతర్జాతీయ ఉత్తమ శాస్త్రీయ నృత్య దర్శకురాలు,
మార్గశ్రీ కళాకుంజ్, కళావైభవ్ గురుశ్రీ
శ్రీమతి గోరుగంతు ఉమా జయశ్రీ
9533022888 - 9492871189

శ్రీ గురుభ్యోనమ :

SRI RADHA KRISHNA KALAKSHETRA







# "శ్రీరాధాకృష్ణ సంగీత, నృత్య కళాక్షేత్ర"

భారతీయ సనాతన సాంప్రదాయాలను, ప్రాచీన కళలను,
సిద్ధాంతాలను,శాస్త్రీయ సంపదను విశ్వవ్యాప్తం చేయాలనే ఆశయంతో
మరియు ప్రస్తుత యువతకు తెలియజెప్పాలనే ధృడ సంకల్పంతో
"శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర" ముందుకు సాగుతుంది.







Cell : 9533022888 - 9492871189


2

# శ్రీ గురుభ్యోనమ:



ఉలి దెబ్బలకు తట్టుకుంటేనే రాయి అద్భుతమైన శిల్పం అవుతుంది. కృషి, పట్టుదల, తపన ఉంటే ఎంతటి కార్యమైనా సాధించగలము. ఇటువంటి తపన నుండి పుట్టిన ఆలోచనకు రూపమే మన శ్రీ రాధాకృష్ణ సంగీత, నృత్య కళాక్షేత్ర. ఇది ఏదో నిన్న, మొన్న పుట్టుకొచ్చిన సంస్థ కాదు. దాదాపు 2 దశాబ్దాల కృషి, అనుభవం కలది.

తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన పండితులైన బ్రహ్మశ్రీ గోరుగంతు వెంకట శివుడు గారి మనుమడు అయిన బ్రహ్మశ్రీ డా॥ గోరుగంతు బి నారాయణ గారు చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయి తన అమ్మమ్మ గారు మరియు తల్లి చెంతనే చేదోడు వాదోడుగా ఉంటూ ధనార్జన చేస్తూ సంగీతములో గాత్రము మరియు వీణ యందు తర్ఫీదు పొందారు.వీరు 1989 సం॥లో సర్టిఫికెట్ కోర్సు, 1991లో డిప్లమో కోర్సు, 1993 టిటిసి ను పూర్తిచేసారు. ఎన్నో జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చిన వీరు తను నేర్చుకున్న విద్య తనతోనే ఆగిపోకూడదని 1995 సం॥లో "అమృత వర్షిణి" అనే సంస్థను స్థాపించి కళలను నేర్పించనారంభించారు. చిన్న తనం నుండి స్వతంత్రంగా పెరిగిన మీదట భారతీయ కళలపైన, సనాతన సిద్ధాంతాలపైనా ఎంతగానో జ్ఞానాన్ని పొంది వాటిని కళలరూపంలో అందరికి అందించాలనే తపనతో ఎన్నో నృత్య రూపకాలను రచించారు. వీరు మొదటిలో కొంతమంది ఉపాధ్యాయులను నియమించుకొని సంగీతములో గాత్రము, వీణ, వయోలిన్, ఫ్లూటు, తబల, మృదంగం మరియు శాస్త్రీయ నృత్యములయందు శిక్షణ ఇచ్చేవారు.



సంస్థను స్థాపించిన తొలిదశనందే ఇప్పటి మంత్రి వర్యులు శ్రీమతి వంగా గీత గారు ముఖ్యఅతిథిగా సంగీత సమ్మేళనం అను వినూత్న కార్యక్రమము చేపట్టి అందు 16 మంది కీబోర్డు, 8 మంది తబల, 5గురు మృదంగం, 12 మంది ఫ్లూటు, 21 మంది వీణ మరియు గాత్ర కళాకారులందరిని మిళితం చేసి ప్రదర్శన ఇచ్చి అందరి మన్ననలనూ పొందారు.








3

1999 సం॥లో కూచిపూడి మరియు జానపద నృత్యము నందు అద్భుతమైన శిక్షణ పొంది అప్పటికే రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి ఎందరికో ఉదాహరణగా నిలిచిన శ్రీ గొల్లపూడి ఉమా జయశ్రీ గారిని వివాహమాడారు.



పెళ్లై వచ్చిన నాటి నుండే ఈమె భర్తకి ఎంతో తోడుగా ఉంటూ ఆయన కలలకు, ఆలోచనలకు రూపాన్నివ్వడంలో ముఖ్యపాత్ర పోషించారు. వీరిరువురూ కలిసి విశాఖపట్నం, రాజమహేంద్రవరం మరియు హైదరాబాద్ నందు తమ బ్రాంచీలను స్థాపించి కొన్ని వేల మంది విద్యార్థులను తయారుచేసి వారిచే దేశవిదేశాలలో ప్రదర్శనలు చేయించారు.

సిసిఆర్‌టి (సెంట్రల్ కల్చరల్ రిసోర్స్ & ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) నందు రెండేళ్ళపాటు అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు వీరిరువురూ ఉపాధ్యాయులుగా వెళ్ళి భారతదేశంలోని అన్ని భాషలకు సంబంధించిన దేశభక్తి గీతాలను నేర్పించి కళలపట్ల అవగాహనా కార్యక్రమాలను కూడా చేపట్టారు.



పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అని చెప్పుటకు ఒక చక్కటి ఉదాహరణ వీరి కుమార్తె కుమారి గోరుగంతు లక్ష్మీదీపిక. తల్లితండ్రులు ఇరువురూ కళారంగంలోనే ఉండుట వలన అతి చిన్న వయస్సు నుండే కళల పట్ల ఆశక్తితో తాను తన తల్లి వద్ద కూచిపూడి నృత్యం నందు తర్ఫీదు పొందుతూ వారి ఆశయసాధనలో ఒక చెరగని మైలు రాయిగా నిలిచారు.




2011 సం॥లో హైదరాబాద్ బ్రాంచిని మూసివేసి గోదావరి నదీ తీరం, ధవళేశ్వరం నందు చిన్నతనం నుండి తనను ప్రోత్సహించిన తమ అమ్మమ్మ గారు శ్రీమతి రాధాకృష్ణ గారు కాలం చేసిన పిదప వారి మీద కృతజ్ఞతతో శ్రీ రాధాకృష్ణ సంగీత,నృత్య కళాక్షేత్ర(రిజిస్టర్డ్) గా పేరు మార్చి ప్రారంభించారు. అప్పటి నుండి మట్టిలో మాణిక్యాలనెన్నింటినో తయారుచేసి వారిచే ఎన్నోవేల ప్రదర్శనలు దేశవిదేశాలలో చేయించారు.

వినూత్నమైన ప్రయోగాలు చేయడంలో, ఎప్పటికప్పుడు తమని తాము కొత్తగా చూపించుకోవడంలో శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర ముందుంటుంది. కళాక్షేత్ర డైరెక్టర్ నారాయణగారు తమ యుక్త వయస్సులోనే భారతీయ సనాతన సిద్ధాంతాలను అందరికి తెలియజేయాలనే తపనతో అది దృశ్యకావ్యం ద్వారా అందరికి త్వరగా చేరుతుందనే ఆలోచనతో కొన్ని నృత్యరూపకాలను రచించగా వారి శ్రీమతి ఉమాజయశ్రీ గారు వాటికి నృత్య దర్శకత్వం వహించి కళాక్షేత్ర విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలు చేయించి భారతదేశ ఔనత్యాన్ని చాటారు. సంగీత నాట్యామృత సంభవం, సనాతన సాంప్రదాయ వైభవం, సనాతన గురువైభవం, నక్షత్రమాలికాచరితం, అమృత కృష్ణ తత్వం, సౌందర్య లహరి, నవరస నాట్యామృతం, కుమారసంభవం, అష్టనాయక గణపతీవైభవం, ద్వాదశరాశి వైభవం వంటి ఎన్నో రచనలు చేసారు.



4

భారతదేశ హిందూ సనాతన ధర్మాలకు ప్రతిరూపాలుగా చెప్పబడే శిరిడి సాయినాధుని మందిరం, తిరుమల తిరుపతి దేవస్థానం నందు ఎస్.వి.బి.సి వారు నిర్వహించు నాదనీరాజనం, కాణీపాకం గణపతి ఆలయం, వాడపల్లి వెంకటేశ్వర ఆలయం, అంతర్వేది లక్ష్మీనారసింహ ఆలయం, అయినవిల్లి వినాయక స్వామి దేవస్థానం, మంత్రాలయం, భీమవరం మావుళ్ళమ్మ గుడి, వెదురుపాక శ్రీ గాడ్ గారి ఆస్థానము వంటి ఎన్నో ప్రదేశాలలో వారు నిర్వహించు ఉత్సవములయందు ప్రతీ యేట ప్రదర్శనలుచేయుచున్నారు.






అప్పటి వరకు కేవలం వాయిద్యములయందు మరియు గాత్రమునందు మాత్రమే ఉన్న "జుగల్బంది" ప్రక్రియ అనగా ఇరువురు కళాకారుల మధ్య పోటీని కూచిపూడి నృత్యము నందు ప్రప్రధముగా పరిచయం చేసిన ఘనత కూడా శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్రకే చెందుతుంది.

వీరి కుమార్తె "జుగల్బంది" వివిధ ప్రదేశాలకు చెందిన వివిధ నృత్యరీతులకు సంబంధించిన కళాకారులతో కలిసి ప్రదర్శనలు ఇచ్చి అందరిమన్ననలు పొందింది.





తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఎంతో వైభవంగా నిర్వహించే స్వామివారి కైంకర్యములలో ఒకటి అయిన నాదనీరాజనం నందు వీరు ఇచ్చిన అనేక ప్రదర్శనలలో "జుగల్బంది" ప్రదర్శన (కూచిపూడి, కథక్, ఒడిస్సీ) ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





5





కళాక్షేత్ర డైరెక్టర్ సంగీత, నాట్య శాస్త్రములయందే కాక వాస్తు, జ్యోతిష్య, ఆధ్యాత్మిక రంగాలలో కూడా వీరి తాతగారు మొదలగు పెద్దల ఆశీస్సులతో ప్రావీణ్యను పొంది మన భారతీయ సనాతన సాంప్రదాయాలను, సంస్కృతి వైభవాన్ని కాపాడే ప్రయత్నంగా ఎన్నో సాహితీ సభలు, వేద సభలు నిర్వహించారు.

సంగీత త్రిమూర్తులలో ఒకరైన శ్రీ శ్యామశాస్త్రి గారి సిద్ధాంతం ప్రకారం వీరు కూడా పూర్ణదీక్షాపరులు కావుట వలన వీరు నవవర్ణార్చన అనంతరం అమ్మవారి దగ్గర వీణానాధం చేస్తారు.

**2018** సం॥లో ఒక అభినందన సత్కార సభ ను ఏర్పాటు చేసి **4** వేదాలు (రిగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్మణ వేదం) యందు నిష్ణాతులైన వివిధ ప్రదేశములకు చెందిన ఘనాపాటీలు మరియు వేద పండితులను ఆహ్వానించి ఒకే వేదిక పై ఆశీనులను చేసి **130** మందితో వేద పఠనముచేయించి వారందరినీ సత్కరించారు. ఈ కార్యక్రమము తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నందు చోటు దక్కించుకుంది.




వేదనాదంతో పులకించిన గౌతమీతీరం


గోదారి తీరాన మార్మోగనున్న వేదస్వస్తి

ప్రతీ పూర్ణిమకు గోదావరి మాతకు హారతి కార్యక్రమాన్ని చేపట్టి నృత్య నీరాజనాన్ని అందజేస్తున్నారు. నృత్యము నందు అరంగేట్రం (రంగప్రవేశం) అను కార్యక్రమాన్ని అనగా వేదిక పై ప్రదర్శనలు చేయుటకు అర్హులుగా పరిగణింపబడే ప్రక్రియ మన జిల్లాలలో ప్రవేశ పెట్టిన ఘనత కూడా శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్రకే చెందుతుంది.








6

వీరిరువురు యు.ఎస్.ఎస్.ఎన్.ఎ ( యునెస్కో, ప్యారిస్, ఫ్రాన్స్) వారు ప్రతీ యేట డెహ్రాడూన్, సిమ్లా మరియు జైపూర్ నందు నిర్వహించు అంతర్జాతీయ సంగీత, నృత్య పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించుట జరుగుచున్నది.





వీరు యు.ఎస్.ఎస్.ఎన్.ఎ ( యూనివర్సల్ సాంస్కృతిక్ సోధా నాట్య అకాడమి ) మెంబర్ అయిన తర్వాత "కళాసమ్మేళన్" పేరుతో మన ఆంధ్రప్రదేశ్, రాజమహేంద్రవరం నందు ప్రతీయేట జూన్‌లో ఈ అంతర్జాతీయ సంగీత, నృత్య పోటీలను నిర్వహిస్తూ దీనికి నిష్ణాతులైన మన భారతదేశానికి చెందిన వివిధ ప్రాంతాలనుండి న్యాయనిర్ణేతలను రప్పించుచున్నారు. దీనిని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ అన్ని రాష్ట్రాల వారు పాల్గొనే విధంగా భాషా సాంస్కృతిక శాఖ వారి సహకారంతో ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తున్నారు.





సంగీతము మరియు సాహిత్యమును ఒకే వేదికపై ప్రదర్శించిన ఘనత రాధాకృష్ణ కళాక్షేత్రకే చెందుతుంది. బ్రహ్మశ్రీ డా॥ ధూళిపాళ మహాదేవమణి గారు భారత, భాగవతాలలో నవరసాలకు వేదకపై భాష్యం చెపుతుండగా దీనిని కీర్తన, నృత్యరూపంలోకి మార్చి వారి విద్యార్థులచేత ప్రదర్శనను చేయించారు. ఈ కార్యక్రమము నృత్యరసమయి పేరిట ఖ్యాతి గడించినది.



2018 సం॥లో "నిర్విరామ సప్త నృత్యరూపక ప్రదర్శన " 12 గం॥ 23 ని॥ల 01 సెకన్లు ( ఉదయం 7 గం ॥ నుండి సాయిత్రం 7 గం॥ 23 ని॥ల 01 సెకను వరకు) 64 మంది విద్యార్థులచేత ఒకే ఆహార్యంతో రాజమహేంద్రవరం, ఆనంకళాకేంద్రం నందునిర్వహించి ప్రదర్శన ఇవ్వగా ఇందు ప్రదర్శించిన నృత్యరూపకాల స్వీయ రచన మరియు నిర్విరామ ప్రదర్శనకు మెచ్చి గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నందు నమోదు చేసారు. ఇలా 4 రికార్డ్‌లను ఒకేసారి సాధించిన ఘనత కూడా శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్రకే చెందుతుంది.







7

రిలయన్స్ ఇండస్ట్రీస్ వారు ప్రతీ రోజు తమ వినియోగదారులను స్తుతిస్తూ పాడే ప్రార్ధనా గీతాన్ని కూడా శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర రూపొందించుట జరిగినది.




మాజీ ఖాదీగ్రామోద్యోగ్ ఛైర్‌పర్సన్ శ్రీ కుముద్బెన్‌జోషి గారు (మాజీ గవర్నర్) సారధ్యంలో దేశవ్యాప్తంగా ఖాదీబండర్ జాతీయ స్థాయి ప్రదర్శనను పురస్కరించుకొని మన డైరెక్టర్ గారు వీణా ప్రదర్శనను ఇచ్చి ఎంతో కీర్తిని పొందారు.

ప్రపంచ వ్యాప్తంగా కీర్తి గడించిన ఒక గొప్ప పండితునికి మరియు ఒక గొప్ప రచయితకి జరిగిన సంఘర్షణలో శ్రీ షిరిడి సాయినాధుల వారు దేవుడు కాదని ఒకరు, కాదు దేవుడే అని మరొకరు వాదించుట వలన సామాన్యులు, పామరుల మదిలో సంశయం నెలకొన్న వేళ దీనిని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్న శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర ఒక ప్రాజెక్టు రిపోర్టును తయారుచేసి "సాయి మహిమామృతం" అను నృత్య రూపకమును నిర్మించి దశదిశల ప్రదర్శనల ద్వారా సందేహ నివృత్తి చేసారు.





మహాకవి కాళిదాసు వారు రచించిన అనేక కావ్యాలలో పంచ కావ్యాలుగా చెప్పబడే రఘువంశం, కుమార సంభవం, అభిజ్ఞానశాకుంతలం, మాళవికాగ్నిమిత్రం, ఋతుసంహారం నుండి సనాతన నృత్య సాంప్రదాయ రీతిలో కావ్యాలంకారం ద్వారా చెప్పబడిన కన్య, ముగ్ధ, ప్రౌఢ, ధీర, అధీర వంటి పంచ నాయికల యొక్క లక్షణములను తెలుపుతూ " పంచనాయికాస్" అను నృత్య రూపకాన్ని రచించి దీనిని నృత్య రూపంలో ప్రదర్శించి అందరి మనస్సులను చోరుగొన్నారు.



దేవి నవరాత్రుల యందు ఒక ప్రత్యేకమైన నృత్య రూపకంగా చండీ సప్తసతి యందు చెప్పబడిన నవదుర్గలలో ప్రధమమైనశైలపుత్రి నుండి తొమ్మిదవదైన సిద్ధిధాత్రి వరకూ నవ దుర్గలను తొమ్మిది మంది విద్యార్థులచే అమ్మవారి 9 అవతారాలను ధరింపజేసి నవదుర్గలను, అష్ట లక్ష్ములను చూపిస్తూ యాదేవి సర్వభూతేషు అంటూ సప్తసతీ పారాయణ పొందుపరిచి చివరిగా మహిసాసుర మర్ధిని స్తోత్రంతో రాక్షస సంహారం గావించిన అమ్మవారి ప్రత్యక్ష రూపాన్ని చూపించారు.

నర్తించిన నవదుర్గలు



హిందూ సనాతన సిద్ధాంతాలను కాపాడే ప్రయత్నంలో శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర ఎప్పుడూ ముందుంటుంది. దీనికి ఉదాహరణే హనుమాన్ చాలీసా నృత్యరూప ప్రదర్శనలు.

వర్ణ, వర్గ, కులమతాలకు అతీతంగా ఎన్నో వేల మంది విద్యార్థులను ఒకే తాటిపైకి తెచ్చి శిక్షణ ఇస్తున్న ఘనత కూడా శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర కే చెందుతుంది.





8

ఈటీవి వారు కార్తీక మాసంలో రాజమహేంద్రవరం నందు నిర్వహించిన "కోటి దీపోత్సవం" లైవ్ కార్యక్రమమునందు శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర విద్యార్థులు నృత్యనీరాజనాన్ని అందించారు.



భక్తి టీవి, ఎస్.వి.బి.సి, దూరదర్శన్ వంటి అన్నీ ఛానల్‌లో ఎటువంటి వినూత్న కార్యక్రమములు చేపట్టినా రాధాకృష్ణ అందులో ఒక ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఆంధ్రప్రదేశ్ పేపర్‌మిల్ (ఏ.పి.పిఎమ్) వారు ప్రతీయేట జరిపే కార్యక్రమాలలో శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర విద్యార్థుల ప్రదర్శన తప్పనిసరిగా ఉంటుంది.

శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర అంటే కళలకే కాదు సంఘసంస్కరణలకు కూడా పెట్టింది పేరు. ఎందరో పేద విద్యార్థులకు ఉచితంగా విద్య నేర్పి మట్టిలో మాణిక్యాలను తయారుచేసారు.



కరోనా కష్టకాలంలో రోజు గడవడంకూడా కష్టమైన సమయంలో ప్రకృతి విలయతాండవం చేస్తున్నవేళ ప్రభుత్వానికి సహకరిస్తూ చుట్టుప్రక్కల వారందరికీ పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ అందరికీ నిత్యవసర సరుకులు ( పాలు, బియ్యం, పప్పు మొదలుగున్నవి) సరఫరా చేసారు. శానిటైజర్లు, మాస్కులు, హైపోక్లోరైడ్ ద్రావణాలపై అర్థమయ్యే విధంగా వివరించి వాటిని కూడా అందచేసారు.



ప్రతీ రోజు 150 మంది పారిశుధ్య కార్మికులకు మరియు పేద వారికి నిత్యాన్నదానం నిర్వహించి వారి కడుపులు నింపారు. రాబడిని కోల్పోయిన కళాకారులు మరియు ఉపాధ్యాయులందరినీ సమేకం చేసి వారందరికి నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేసారు.

పోలీసు వారికి సహకరిస్తూ సమీప గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలను చేపట్టారు. దీనికి మెచ్చి తూర్పు గోదావరి కలక్టర్ గారి చేతుల మీదుగా ప్రసంసా పత్రాన్ని పొందారు.



కరోనా వైపరిత్యమునందు ప్రజలలో, సమాజంలో వచ్చిన మార్పులను చూసి చలించి వారిని ఎలాగైనా చైతన్య పరచాలని ప్రయత్నంతో ఒక లఘుచిత్రాన్ని తయారుచేసారు. సినిమాల ప్రభావం ప్రజలపైన ఎక్కువగా ఉన్న కారణంచేత సినిమాల ద్వారా త్వరగా జనాలకు విలువలు చేరతాయని భావించి ఒక కథను రూపొందించి దానిని సినీ పరిశ్రమ యందు అపారమైన అనుభవము, ప్రజ్ఞ కలిగిన దర్శకునిచే చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



ఏ దేశమేగినా, ఎందుకాలిడినా పొగడరా నీతల్లి భూమి భారతిని అని చెప్పిన రాయప్రోలు సుబ్బారావు గారి నినాదాన్ని మనస్సున నిలుపుకొని భారతదేశ కళలను, సనాతన సిద్ధాంతాలను, సంస్కృత వైభవాన్ని ఎల్లప్పుడూ చాటిచెబుతూ ఎన్నో మైలురాళ్ళను దాటుకుంటూ , ప్రస్తుత యువతకు దిశానిర్ధేశం చేస్తూ ఎందరో పిల్లలను సానపెట్టి వజ్రాలుగా మలుస్తూ భారతదేశానికి ఒక స్థంభంగా నిలిచిన మన శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర మున్ముందు రోజులలో పూర్తిగా ఉచితంగా కళలను సామాన్యులందరికి అందజేయాలనే ధృడ సంకల్పంతో ముందుకు సాగుతోంది.



ఎంత నేర్చుకున్నా, ఎంత కీర్తిని ఘడించినా, ఎంచేసినా అదంతా సముద్రం నందు నీటి బిందువుగానే భావించి నిత్య నూతన విద్యార్థిగా ఉండే శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర తన కళను, జీవితాంతం తమ కళద్వారా ఘడించిన కీర్తిని భారతమాతకు అంకితమిచ్చి ఒక గొప్ప సంఘసంస్కరణ సంస్థగా తయ ఆశయ సాధనలో ఎప్పుడూ అలుపెరుగని బాటసారిగా నిలుస్తుంది.



9

" బ్రహ్మశ్రీ డా॥ గోరుగంతు బి.నారాయణ "



1. వీరి రచనలకు మెచ్చి కాలిఫోర్నియా యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్‌ను అందజేసారు.
2. సంగీత నాట్యములయందు అద్భుతమైన ప్రతిభ కనపరిచి ఎందరో విద్యార్థులకు శిక్షణ ఇచ్చినందున వీరిని " సంగీత, నాట్య, వైనిక సుధాకర " అను బిరుదుతో సత్కరించుట జరిగినది. దీనిని వీరికి ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ జి. ఉమామహేశ్వరరావు గారి చేతులు మీదుగా అందజేసి స్వర్ణకంకణ ధారణ మహోత్సవమును కూడా నిర్వహించుట జరిగినది.
3. ఆటా బృందం వారు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించారు.
4. వీరు సంఘం పట్ల చూపిన విధానాలను, తమ సంస్థ ద్వారా చేసిన సేవాకార్యక్రమాలను మెచ్చి వీరిని గౌరవ డాక్టరేట్ తో సత్కరించుట జరిగినది.









"శ్రీమతి గోరుగంతు ఉమా జయశ్రీ"

1. వీరికి కళయందు ఉన్న జ్ఞానాన్ని, ప్రతిభను గుర్తించి యు.ఎస్.ఎస్.ఎన్.ఎ. వారు " కళాకుంజ్" బిరుదుతో సత్కరించారు.
2. కర్ణాటకా గవర్నమెంట్ వారు వీరికి " కళావైభవ గురుశ్రీ" పురస్కారంను అందజేసారు.
3. ఉత్తరాఖండ్ ప్రభుత్వం వారు వీరిని "మార్గశ్రీ" పురస్కారంతో సత్కరించారు.
4. వీరు నృత్య దర్శకత్వం వహించిన హనుమాన్ చాలీసా మరియు గోదావరి హారతి పాటలకు గాను అంతర్జాతీయ "ఉత్తమ శాస్త్రీయ నృత్య దర్శకురాలిగా అవార్డును" పొందారు.
5. ఆటా బృందం వారు "ఉత్తమ ఉపాధ్యాయురాలిగా" అవార్డును అందజేసారు.







10

కుమారి గోరుగంతు లక్ష్మీదీపిక

1. శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారి చేతులు మీదుగా ఉగాది పురస్కారం " నాట్యవిశారద " ను పొందింది.
2. కర్నూలు అభినయ ఆర్ట్స్ వారు ఈమె ప్రదర్శనకు మెచ్చి " అభినయశ్రీ " అను బిరుదుతో సత్కరించారు.
3. 2017 సం॥లో యు.ఎస్.ఎస్.ఎన్.ఎ, దరోహర్ అంతర్జాతీయ సంగీత, నృత్య పోటీలలో ఈమె ప్రత్యేక ప్రదర్శనకు మెచ్చి ఉత్తర ప్రదేశ్ గవర్నమెంట్ వారు ఈమెను " కళాప్రభ " బిరుదుతో సత్కరించారు.
4. 2018 సం॥లో రాజమహేంద్రవరం కళాసమ్మేళన్ జాతీయ స్థాయి సంగీత, నృత్య పోటీలలో ఈమె ప్రత్యేక ప్రదర్శనకు మెచ్చి " నాట్య మయూరి " బిరుదును సి.బి.ఐ. మాజీ జాయింట్ డైరెక్టర్ శ్రీ వి.వి. లక్ష్మీనారాయణ గారు మరియు రాజమహేంద్రవర ప్రథమ పౌరురాలైన శ్రీమతి పంతం రజనీ శేషసాయి గారి చేతుల మీదుగా అందజేసారు.
5. కాకినాడ సుచిత్ర క్రియేషన్స్ బృందం వారు ఈమెను "నాట్య రవళి" బిరుదుతో సత్కరించారు.
6. నృత్యాంజలి సంస్థ వారు మరియు శాస్త్రీయ నాట్య గురువుల సంక్షేమసంఘం, కాకినాడ వారు ఈమెను " కళావతంస " బిరుదుతో సత్కరించారు.





11



పొలిస్తే నగానికి పైగా సంవత్సరుల తగ్గారు. ప్రతి రోజూ రూ.50 వేల వరకు రిటైల్‌గా మొక్కల అమ్మకాలు సాగిం

రోజ్, ఫ్లోక్స్ తదితర మొక్కలను రైతులు నర్సరీల్లో ఏర్పాటు చేస్తున్నారు.

KALAKSHETRA

# వండర్ ట్రిపుల్

- నృత్యంలో 'శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర' విద్యార్థినుల ప్రతిభ
- నేడు విజయవాడలో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రదర్శన

రాజమహేంద్రవరం సిటీ: నగరంలోని శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర విద్యార్థినులు అంతర్జాతీయ, జాతీయ స్థాయి నృత్య పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చుతున్నారు. ఈ ముగ్గురూ ఒడిస్సీ, మణిపురి, కథక్ నృత్యాల్లో ఆరితేరారు. డిసెంబర్ 9, 10, 11 తేదీల్లో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆన్‌లైన్ పోటీల్లో ప్రథమ బహుమతులు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ ఎస్‌వీసీ కల్యాణ మండపంలో ఆదివారం జరిగే రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో గజ్జె కట్టి తమ ప్రతిభ చాటనున్నారు.

## పలు వేదికలపై..

మణిపురి, కూచిపూడి నృత్యాల్లో ప్రతిభ కనబరుస్తున్న నీలోఫర్ రహీమా బేగం ఇప్పటికే అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి వేదికలపై నృత్యం చేసింది. పలు బహుమతులు, అవార్డులు సొంతం చేసుకుంది. ఆరేళ్లుగా నృత్యం అభ్యసిస్తున్న ఆమె నాట్య మయూరి, కళా కీర్తి, కళావైభవ్ అవార్డులు అందుకుంది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించింది. ఇప్పటి వరకూ 180 ప్రదర్శనలు ఇచ్చింది. జిల్లా స్థాయిలో మణిపురి నృత్యంలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది.

## అద్భుత ప్రతిభ

ఒడిస్సీ నృత్యంలో అద్భుత ప్రతిభ కల గోరుగంతు లక్ష్మీదీపిక అనేక అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అవార్డులు సాధించింది. నాట్య విశారద, అభినయ శ్రీ, కళాప్రభ, నాట్య మయూరి, నాట్య రవళి, కళా వసంత తదితర అవార్డులతో పలు సంస్థలు ఆమెను సత్కరించాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. ఇప్పటి వరకూ 868 నృత్య ప్రదర్శనలు ఇచ్చింది.

## 80 ప్రదర్శనలు

కథక్ నృత్యంలో జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన పంతం విజయ నాగలక్ష్మి పలు బహుమతులు సాధించింది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఇప్పటి వరకూ 80 నృత్య ప్రదర్శనలు ఇచ్చింది. జిల్లా స్థాయి కథక్‌లో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటోంది.

నీలోఫర్ రహీమా బేగం

గోరుగంతు లక్ష్మీదీపిక

పంతం విజయ నాగలక్ష్మి



12



Our Director & Principal Receiving “BEST TEACHER ” Awards from ATA Association



13



G.Lakshmi Deepika While performing JUGAL BHANDI with Two other Graded Artists



14




Our Principal Smt. Uma Jayasree Garu Receiving "KALAVAIBHAV" Award from USSNA Director, Natya Bushan Dr. Sri Anuj Rajput



15





16



G.Lakshmi Deepika While taking blessings from
Vice - President Sri. Muppavarapu Venkayya Naidu Garu after her performance



17




Our Kalaksheta at time of receiving FOUR RECORDS on One Stage for performing relentless Dance for 12 Hrs 23 Min 01 Sec



18



Our Director Receiving Doctorate from the hands of
Tamilnadu Ex. Governor Sri. Konijeti Rosaiah Garu



19




Receiving "Natya Visaradha" Award from
Sri Sri Sri Swaroopanandendra Saraswathi Maha Swamy



20












21


నేటినుంచి కచ్ఛపీ నాదయజ్ఞం
నాదక్రతువుకు సర్వం సిద్ధం
జ్ఞాన సరస్వతికి నృత్య సమర్పణ
గౌతమీతీరాన కళా సంగమం
జనవరి 10 నుంచి కచ్ఛపీ నాద యజ్ఞం
గోదారి తీరాన మార్మోగనున్న వేదస్వస్తి
కళల సమాహారం..రాధాకృష్ణ కళాక్షేత్రం
నర్తన పారిజాతాలు
అలరించిన కూచిపూడి నాట్యం


22



The STILLS Which were printed in the local news papers Describing the talent of NARAYANA.B in music
The stills which were printed in the local news papers describing the talent of narayana.B in music
The STILLS Which were printed in the local news papers Describing the talent of NARAYANA.B in music




23


The Stills Which were printed in the local news papers describing the talent of NARAYANA B in Music
This has been taken in a meeting with Mr.sri Gandham Sita ramanjaneyulu Editor samacharam news paper Rajahmundry



24


TELUGU BOOK OF RECORDS
RADHA KRISHNA KALAKSHETRA
Rang Mohotsa
PRESS



25






26






27






28





29






30





31






32





33





34





35





36


RADHA KRISHNA KALAKSHETRA
Office Street, Dowlaiswaram, Cell : 9492871189, 8522094888



37






38